ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 09.02.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణను 2035 లోగా ట్రిలియన్ ఎకానమి ఆర్థిక వ్యవస్థగా బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.
2. ఢిల్లీ ఓటర్ల మాదిరిగానే తెలంగాణ ప్రజలు కూడా రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ బిజెపి ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
3. కులగణనలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ జనాభాను 5.5 శాతం తగ్గించిందని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు.
4. రాష్ట్రంలో ఎన్నికలు జరిగే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ బిజెపి విజయం సాధిస్తుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.

**CM:**

న్యూయార్క్, లండన్, దుబాయ్, సింగపూర్ వంటి నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేరళలో జరుగుతున్న మాతృభూమి అంతర్జాతీయ సాహిత్యోత్సవంలో ఆయన పాల్గొన్నారు. తాను ఇటీవల దావోస్‌లో పర్యటించిన సందర్భంగా తెలంగాణకు 1.82 లక్షల కోట్ల

రూపాయల పెట్టుబడులు తెచ్చినట్టు ఆయన పేర్కొన్నారు. 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు.

**సౌండ్ బైట్**

ఢిల్లీలో కాంగ్రెస్ ఓటమికి కారణాలను విశ్లేషిస్తూ , ఇండియా కూటమిలో , ప్రతి రాజకీయ పక్షం తమకు లాభించాలని కోరుకోవడంతో చివరికి బీజేపీకే లబ్ధి చేకూరిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

**DESK**

**KISHAN REDDY:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా ఈరోజు ఆ పార్టీ రాష్ట్ర , జిల్లా కార్యాలయాల్లో సంబరాలు జరిగాయి. నాయకులు, కార్యకర్తలు టపాకాయలు కాల్చి , మిఠాయిలు పంచి పెట్టారు. హైదరాబాద్‌లో జరిగిన వేడుకల్లో బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ జెండాలు పట్టుకుని నినాదాలు చేస్తూ టపాకాయలు కాల్చారు. మిఠాయిలు పంచారు. వేడుకల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు కె.లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ ఇంజన్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని ఢిల్లీ ప్రజలు గుర్తించారన్నారు. తెలంగాణ ప్రజలు కూడా రాష్ట్రంలో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు.

**సౌండ్ బైట్**

**DESK**

**DK ARUNA:**

రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని పార్లమెంటు సభ్యురాలు డి.కె.అరుణ అన్నారు. మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించడం లేదని, రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగైపోతుందన్నారు. ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీకి చారిత్రాత్మక విజయాన్ని అందించారని ఆమె పేర్కొన్నారు.

**STRINGER, MBNR**

**KTR:**

బీఆర్ఎస్ పార్టీ కి చెందిన ముఖ్యమైన బీసీ నాయకులతో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఈరోజు హైదరాబాద్ లో సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిస్థితులపై ఆయన నాయకులతో చర్చించారు. బీసీ ల జనాభాను ప్రభుత్వం 5.5 శాతం తగ్గించిందని విమర్శించారు. దీనిపై ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**DESK**

**LEAD BANDI:**

రాష్ట్రంలో త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లోను బిజెపి విజయం సాధిస్తుందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం

చేశారు. నల్గొండ లోని బిజెపి కార్యాలయంలో జరిగిన వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల వర్క్ షాప్ లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. అధికార పార్టీ అభ్యర్థుల కోసం గాలిస్తోందని, బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీకి ఎవరూ సిద్దంగా లేరని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పక్షాలు రహస్య ఒప్పందం చేసుకున్నాయని బండి సంజయ్ ఆరోపించారు.

**PTC, NLG**

**BANDI:**

తెలంగాణలో వెనుకబడిన తరగతుల్లో ముస్లిం మైనారిటీ వర్గాలను చేర్చ డానికి బీసీలకు వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర కారణం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అమలు చేసిన 4 శాతం రిజర్వేషన్ల వల్లే ముస్లిం అభ్యర్థులు బీసీ ప్రాబల్య స్థానాలను కైవసం చేసుకున్నారని ఆరోపించారు.

**DESK**

**ENCOUNTER:**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎదురుకాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది కూడా మరణించారని , పలువురు గాయపడ్డారని వారు పేర్కొన్నారు.

**PN**

**PPC-2025:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించిన కార్యక్రమం పరీక్షా పే చర్చ (PPC) ఎనిమిదో సంచిక రేపు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతుంది. ప్రధానమంత్రితో నేరుగా సంభాషించడానికి అన్ని రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల నుండి 36 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. 5 కోట్లకు పైగా భాగస్వామ్యంతో ఈ సంవత్సరం కార్యక్రమం ప్రజా ఉద్యమంగా మారింది.

**NSD**

**JAPALLI:**

వనపర్తి జిల్లా, పెద్దమందాడి మండలంలో రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఈరోజు పర్యటించారు. వివిధ గ్రామాల్లో 1871.5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో తలపెట్టిన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన జరిపిన సీసీ రోడ్లు, బీటి రోడ్లు, డ్రైనేజ్ కాలువల నిర్మాణ పనులు డిసెంబర్ లోగా పూర్తవుతాయని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు.

**PTC, WNPY**

**WASTE:**

ఆసిఫాబాద్ జిల్లా , కాగజ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని కోసినిలో వ్యర్థాల ప్రాసెసింగ్ కోసం బయో మైనింగ్ ప్లాంట్‌ను ప్రారంభించారు. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన సాగర్ మోటార్స్ అనే కంపెనీ కాంట్రాక్ట్ ప్రాతిపదికన వ్యర్థాలను

ప్రాసెస్ చేస్తోంది. రోజు  500 నుంచి  600 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను శుభ్రం చేసి ప్రాసెస్ చేయాలని యోచిస్తున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.

**PTC, ASFBD**

**GHMC:**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లోని బీజేపీ కార్పొరేటర్లతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈరోజు సమావేశమయ్యారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజాసమస్యలు, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంపై వారితో చర్చించారు. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల వ్యూహంపై కార్పొరేటర్‌లతో కిషన్‌రెడ్డి చర్చించారు.

**DESK**

**TRAIN:**

సికింద్రాబాద్-కాగజ్‌నగర్ మధ్య నడిచే భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ ను రేపటి నుంచి ఈ నెల 20 వరకు నిలిపి వేస్తున్నట్టు రైల్వే అధికారులు తెలిపారు. కాజీపేట - ఖమ్మం -విజయవాడ మధ్య మూడో రైలు మార్గం పనుల కారణంగా భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ ను నిలిపివేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

**MIDDAY**

**SPARSH:**

జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా ఈనెల  13వ తేదీ వరకు స్పర్శ్ పేరిట ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా వైద్యారోగ్య

శాఖ అధికారి డాక్టర్ హరీశ్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

PTC, MNCL

**ENQUIRY**

మృతదేహానికి వైద్య సేవలు అందించిన ఘటనపై రాష్ట్ర వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాదులోని మదీనగూడ లోని సిద్దార్థ్ న్యూరో ఆసుపత్రిలో మహిళా మృతదేహానికి రెండు రోజులు వైద్యం అందించిన ఘటనపై మంత్రి దామోదర్ రాజనర్సింహ విచారణకు అదేశించారు.

**PTC, SR**



**ENCOUNTER** :

31 Maoists were killed in an encounter with security forces in Chhattisgarh’s Bijapur district today, police said. Two security personnel were also killed and many others were injured in the face-off, they said. According to the Police, the bodies of all Maoists have been recovered. A large number of arms and ammunition have also been recovered from the spot. The search operation is still going on in the area. With this incident, 62 Maoists have been gunned down by security forces in separate encounters in Chhattisgarh so far this year.

07 PN

**KISHAN REDDY**:

Celebrations were held across Telangana today at state and district BJP offices to mark the party’s resounding victory in the Delhi Assembly elections. Leaders and party workers burst firecrackers and distributed sweets. In Hyderabad, a large number of BJP workers joined the celebrations. Holding party flags, they raised slogans, burst firecrackers and distributed sweets. Union Minister Kishan Reddy, MPs K. Laxman, Konda Vishweshwar Reddy and other leaders participated in the celebrations. Speaking on the occasion, Kishan Reddy stated that the people of Delhi have realized that development is possible only under a

double-engine government. He stated that the people of Telangana also want the double-engine government of BJP in the state. He further asserted that the people of Telangana are no longer under any illusions about the Congress government and expressed confidence that the BJP will come to power in the state in the upcoming elections. **BYTE** 12 DESK

**DK ARUNA**:

BJP Member of Parliament D.K. Aruna stated that BJP government will be formed in Telangana in the coming days. Speaking at a press conference in Mahbubnagar, she said that people in the country no longer trust the Congress party and that it will completely disappear in the near future. She also mentioned that the people of Delhi had given the Bharatiya Janata Party (BJP) a historic victory. Aruna asserted that the Congress party, which came to power in Telangana by making impractical promises, is now facing strong public opposition. She expressed confidence that whenever elections are held, the BJP will come to power in the State. 08 T & U:27 STRINGER-MBNR



**PPC-2025**:

The eighth edition of Pariksha Pe Charcha (PPC), an interactive program initiated by Prime Minister Narendra Modi, will be held at Bharat Mandapam in New Delhi tomorrow. 36 students from all State and Union Territory have been selected to interact directly with the Prime Minister. With over 5 crore participation, this year's program exemplifies its status as a Jan Andolan, inspiring collective celebration of learning. Pariksha Pe Charcha 2025 will feature seven insightful episodes, bringing together renowned personalities from diverse fields to guide students on essential aspects of life and learning. The program will be telecast live on Akashvani, Doordarshan,Swayam, Swayam Prabha, the PMO YouTube channel and the social media channels of the Education and Information & Broadcasting Ministries. 10 NSD

**WASTE** :

A bio-mining plant for waste processing was inaugurated in Kosini, located in the Kagaznagar Municipality of Asifabad district. The waste is being processed on a contract basis by Sagar Motors, a company based in Latur, Maharashtra. Authorities have identified a total accumulation of 51,509 metric tons of waste in the town. Municipal officials stated that they plan to clean and process around 500 to 600 metric tons of waste daily. 05 PTC-ASFBD

**BANDI**:

Union minister of State for home affairs Bandi Sanjay Kumar alleged that a conspiracy is being created against the Backward Classes in Telangana by including the Muslim minority in the category. Speaking at Karimnagar, he opined that this would hamper the chances of Hindu leaders contesting from BC areas in the future. He further alleged that Muslim candidates captured BC-dominated seats due to the 4 percent reservation implemented by the previous Congress government under YS Rajasekhar Reddy‘s tenure. He asked why the BC community was not protesting over the issue. 07 DESK

**G H M C**:

Union minister kishan Reddy today held a meeting with the BJP corporators in the Greater Hyderabad Municipal Corporation (GHMC). He discussed with them the civic issues in Greater Hyderabad and the party campaign for the ensuing MLC elections. Kishan Reddy also discussed with corporator's the party's strategy for elections to the GHMC standing committee. 05 T & U:54 DESK



**SHAB-E-BARAT**: (URDU ONLY)

Ahead of Shab-e-Barat, graveyards across Hyderabad are undergoing extensive cleaning and maintenance. In response to requests from public representatives, GHMC has commenced work on clearing debris, trimming overgrown bushes and ensuring proper lighting and water facilities in cemeteries. Shab-e-Barat which also known as 'jagne ki raat' is observed on the 15th of Shaban. It is a night of prayers and remembrance where Muslims visit graveyards to offer supplications for their departed loved ones.The Telangana government has announced an optional holiday for Shab-e-Barat on February 14. 08 DESK

**H A J** : ( URDU ONLY)

The Kingdom of Saudi Arabia's Ministry of Haj and Umrah has announced the opening of registration for Haj 1446 AH/2025 for domestic pilgrims, including citizens and residents. The ministry shared that individuals interested in performing Haj this year can easily register via the Nusuk application or the Ministry's website. Haj 2025 is expected to occur from June 4th to June 9th, depending on the lunar calendar. The Haj pilgrimage to Makkah is a mandatory religious duty for Muslims who are physically and financially able to perform it at least once in their lifetime.

07 DESK